18వ
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం,1 జనవరి 2025


కోడ్‌' పందానికి కసరత్తు చేస్తున్న

# పందెం రాయుళ్లు

**- కోడి జాతులు ఎన్ని, శాస్త్రం ఏమి చెబుతుంది**



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** నేటి నుండి పందెం రాయుళు కోడి పందాలుపై కసరత్తు, నేడు నూతన సంవత్సర సెంటిమెంటుతో పండుగ మధ్య పది పంద్రెడు రోజులు,ఇప్పటి నుంచే నాయకులకు, ఎమ్మెల్యేలకు పందాల నిర్వాహుకులు వీరి చుట్టూ ప్రదక్షిణలు చేస్తుంటారు. మొదటి పదిరోజులు నాయకులు, పందెం రాయుళ్లు వచ్చేటట్లు కసరత్తు..మిగిలిన మూడురోజులు బరులు ఏర్పాటుపై దృష్టి. సంక్రాంతి అంటే ముందుగా గుర్తుకొచ్చేది కోడి పందేలు. తెలుగు సంప్రదాయం, పౌరుషానికి ప్రతీకగా నిలిచే కోడిపందేలను పండుగ జరిగే మూడురోజులు కోలాహలంగా నిర్వహిస్తారు. సంక్రాంతికి ఆరు నెలల ముందు నుంచే ఈ పందెం కోళ్లను ప్రత్యేక శిక్షణ తో సిద్ధం చేస్తారు. కోళ్లను పందేనికి సిద్ధం చేసే క్రమంలో ఎంతో శ్రమ, కఠిన శిక్షణ ఉంటుంది. బలవర్ధకమైన ఆహారం జీడిపప్పు, బాదం పిస్తా, ఎండు ద్రాక్ష, ఖర్జురం, రాగులు, జొన్నలతో ప్రత్యేక ఆహార ఏర్పాట్లు చేయడం, వీటికి ప్రతిరోజు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్విమ్మింగ్‌పూల్‌లో ఈతకొట్టడంలో శిక్షణ, దానిని నీటిలో ముంచి ఉపిరిపట్టేటట్టు ప్రత్యేక శిక్షణ అందించడంతో పాటు తరచూ పశువైద్యులకు చూపించి వారి సలహాల మేరకు విటమిన్ మాత్రలు వేస్తారు. ఒక్కో కోడిపుంజుకు సుమారు రూ.10వేల నుంచి 30వేల వరకు ఖర్చు చేస్తారు. ఆ రెండు అంశాలే కీలకమైనవి. కోడి పందెంలో రెండు అంశాలు కీలకమైనవి. ఒకటి కోడి జాతి, రెండు దానికి ఇచ్చే శిక్షణ. కోడి పుంజుల్లో రకాలు చూద్దాము తెల్ల నెమలి, కోడి నెమలి, గౌడ నెమలి, కాకి డేగ, నెమలి కక్కెర, నల్ల కక్కెర, రసంగి, గాజు కుక్కురాయి, అబ్రాస్, ఎర్ర డేగ వంటి జాతులు ఉంటాయి. రెక్కల రంగు, ఇతర శారీరక లక్షణాల ఆధారంగా వీటిని వర్గీకరిస్తారు. ముందుగానే వీటిని ఎంపిక చేసుకుని.ఆరునెలలు  పాటు శిక్షణ ఇచ్చి పందెం బరిలోకి దింపుతారు.

- తరువాయి 2లో..

**నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి ..** 6లో..
















# జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్‌లో బంగారు పతకం సాధించిన జగ్గంపేటకు చెందిన సీరపు హరిప్రియ రెడ్డి, రజితం సాధించిన సీరపు జస్వంత్ రెడ్డి

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట శ్రీ ప్రజ్ఞ స్కూల్ లో ఐదో తరగతి చదువుతున్న సీరపు హరి ప్రియ రెడ్డి, తమిళనాడులోని కోయంబత్తూర్ సిటీలో 62వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ ప్రథమ బహుమతి గోల్డ్ మెడల్ సాధించిన హరిప్రియ రెడ్డిని, ఆమె సోదరుడు ఏడో తరగతి చదువుతున్న సీరపు జస్వంత్ రెడ్డి రజితం సాధించారు. వారిని స్థానిక రావులమ్మ నగర్ లో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అభినందించి ఆశీస్సులు అందించారు. అక్కడ జరిగిన క్రీడా పోటీల గురించి అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ మా ఆత్మీయుడు టిడిపి వీరాభిమాని స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి కుమార్తె, కుమారుడు జాతీయస్థాయిలో క్రీడల్లో రాణిస్తూ ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకువచ్చారని తండ్రి లేకపోయిన వారి తల్లి చక్కగా వారిని చదివిస్తూ క్రీడల్లో కూడా రాణించే విధంగా శిక్షణ ఇప్పిస్తూ జాతీయస్థాయిలో క్రీడల్లో రాణిస్తూ బంగారు పతకం, రజిత పథకం



సాధించిన హరిప్రియ రెడ్డి, జస్వంత్ రెడ్డి అంతర్జాతీయ స్థాయిలో కూడా మరెన్నో పథకాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్, ఎస్సై టి రఘునాథరావు, సిరపు బాలు రెడ్డి, కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు స్వయంగా పంపిణీ చేసిన మంత్రి సుభాష్

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** రామచంద్రపురం మండలం చోడవరం గ్రామంలో మంగళవారం లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి స్వయంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పంపిణీ చేశారు. జనవరి 1న ఇవ్వాల్సిన పింఛన్లు ఒకరోజు ముందుగానే పంపిణీ చేయడం పట్ల పింఛనుదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఎంపీడీవో పద్మజ్యోతి, పంచాయతీ కార్యదర్శులు త్రినాధ్, ప్రజా ప్రతినిధులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ వామపక్షాలు అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో నిరసన



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌పై కేంద్రం హోంశాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ వామపక్షాలు అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం కొవ్వూరు బస్టాండ్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.సుందర్ బాబు మాట్లాడుతూ భారత ప్రజలందరికీ సమాన హక్కులు కల్పిస్తూ రచించిన భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం శాఖ మంత్రి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. హిందూమతంలో మహిళలందరికీ సమాన హక్కుల కోసం హిందూ కోడ్ బిల్లు ఆమోదం కోసం అంబేద్కర్ ఆనాడు పట్టుబట్టారని అన్నారు. ఆనాటి ప్రభుత్వాలు ఆమోదం కానివకపోవడంతో తన న్యాయ శాఖ మంత్రి పదవికి కూడా రాజీనామా చేశారని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాతే అసమానలతో కూడిన వివక్షతతో కూడిన మనుధర్మ శాస్త్రాన్ని పబ్లిక్ గా తగలబెట్టారని గుర్తు చేశారు.అలాంటి మను ధర్మాన్ని ఆర్ఎస్ఎస్ బిజెపిలు ఈ దేశంలో మళ్ళీ తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు ఎం.జె.బాసు,పి.గంగాధరం,డి.రాధాకృష్ణ, కె.కనకరావు, కె.విరబాబు, కాంగ్రెస్ నాయకులు సాకా పుల్లారావు,రిటైర్ ఉద్యోగి పెనుమాక జయరాజు,భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా నాయకులు మద్దుకురి దోరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్‌ఫెయిర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే చినరాజప్ప



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం లూథరన్ ఎయిడెడ్ హైస్కూల్ నందు మంగళవారం విద్య, వైజ్ఞానిక ప్రదర్శన ఎంఇఓ వి.ప్రభాకర చౌదరి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, కుడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, డివైఇఓ ఈరంకి ప్రభాకరశర్మ లు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ విద్య, వైజ్ఞానిక ప్రదర్శనను ప్రతీ ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకుని, ప్రతిభ కనబరచాలన్నారు. అనంతరం ఆయా విభాగాలలో విజేతలైన విద్యార్థులకు ఎమ్మెల్యే చినరాజప్ప చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లూథరన్ హైస్కూల్ కరస్పాండెంట్ జి.నళిని, లూథరన్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు విక్టర్ బాబు, పలు హైస్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యలపై స్పందించని అధికారుల ధోరణి పై కౌన్సిల్‌లో నిరసన...

- వైస్ ఛైర్మన్ మోజెస్ హెచ్చరిక



**సామర్లకోట, మేజర్‌న్యూస్ :** ప్రతీనెలా కౌన్సిల్ సమావేశాల్లో వార్డు ప్రజల సమస్యలు పరిష్కరించమని కోరుతున్నా, వాటిపై ఎలాంటి చర్యలు చేపట్టని అధికారుల ధోరణి మారడం లేదని మురికివాడదలు, దళిత వార్డుల్లో అభివృద్ధి పనులపై అధికారులు స్పందించకుంటే వచ్చే కౌన్సిల్ సమావేశంలో బైటాయించి నిరసన తెలపనున్నట్టు మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఊభా జాన్ మోసెస్ హెచ్చరించారు. మంగళవారం సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ హాలులో కౌన్సిల్ సాధారణ సమావేశం ఛైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత జీరో అవర్ ను సభ్యులు కోరి వార్డుల్లో అపరిష్కృతంగా ఉన్న పనులపై అధికారిలపై ధ్వజమెత్తారు. కరణం రాజ్ కుమార్, కాళ్ళ శ్యామల, నేతల హరిబాబు, వైస్ ఛైర్మన్ జాన్ మోసెస్, ఆవాల లక్ష్మీ నారాయణ, రెడ్నం సునీత, పాగా సురేష్, పిట్టా సత్యనారాయణ, తదితరులు మాట్లాడుతూ వారి వార్డుల్లో పెండిగులో ఉన్న రహదారులు, డ్రెయిన్ లు, కల్వర్టులు, పారిశుధ్యం, త్రాగునీరు వంటి అంశాలపై మున్సిపల్ కమిషనర్ ఎ శ్రీవిద్య ను నిలదీశారు. కొన్ని వార్డుల్లో అవసరం లేకున్నా రోడ్డుపై రోడ్డులు నిర్మిస్తున్నారని, అవసరమైన చోట కనీస సదుపాయాలు ఉండటం లేదని వైస్ ఛైర్మన్ జాన్ మోసెస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా తమ వార్డులో సమస్యలు పరిష్కరించకుంటే నిరాహార దీక్షకు పూనుకోనున్నట్టు కౌన్సిలర్ రెడ్నం సునీత అధికారులను హెచ్చరించారు. ఇంకా అన్నా క్యాంటీన్ నిరూపయోగంగా ఉంటుందని కేవలం 50-60 మంది మాత్రమే దానిని ఉపయోగించుకుంటున్నారని కౌన్సిల్లర్ నేతల హరిబాబు ఆరోపించారు. దానికి కమిషనర్ వివరణిస్తూ ప్రతిరోజు మధ్యాహ్నం 250 మంది, రాత్రి 250 మంది పైబడే భోజనాలు చేస్తున్నారని, దానికి భోజనం చేసేవారి పేస్ స్కానింగ్ యంత్రం కూడా ఏర్పాటు చేసామని ఆమె స్పష్టం చేశారు. అనంతరం సమావేశం కోసం ఏర్పాటు చేసిన ఎజెండా అంశాలను సభ్యులు ఆమోదించారు. ఈ సమావేశంలో అన్ని విభాగాల అధికారులు, అందరు కౌన్సిలర్‌లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.


# కో'ఢీ' పందానికి కసరత్తు చేస్తున్న పందెం రాయుళ్లు

మొదటిపేజి తరువాయి

**ఎప్పుడు ఏ రకం జాతి పుంజును పందెం వేయాలి :**ఏ దిక్కు నుంచి కోడిని బరిలోకి దించాలి, కోడిని ఏ దిక్కు నుంచి బరిలోకి దింపితే విజయం సాధిస్తుందనే అంశంలో పందెం రాయుళ్లు కొన్ని విశ్వాసాలను అనుసరిస్తారు. వారాలు, పక్షాలను అనుసరించి, కొన్ని జాతుల కోడి పుంజుల జీర్ణశక్తి మందగిస్తుందన్న అంచనా కూడా ఉంది. ఆ సమయంలో పందేనికి దింపితే కోడి అపజయం పాలవుతుందని కొందరు నమ్ముతారు. ఆ జాతి కోళ్లు పోరాట పటిమకు పెట్టింది పేరు, డేగ జాతి కోళ్లు పోరాట పటిమకు ప్రసిద్ధి. ఇవి చూడముచ్చటగా ఉండటంతోపాటు వీటి కదలికలు చిరుత వలే చురుగ్గా కదులుతాయి. సంక్రాంతి వేళ కృష్ణా, ఉభయగోదావరి జిల్లాల్లో కోడి పందేల సందడే వేరు. నెమలి జాతి కోళ్లు ఐదు కేజీల వరకు తూగుతాయి. మంచి కండపుష్టి ఉండటంతోపాటు కళ్లు చురుగ్గా ఉంటాయి. కాలి గోళ్లు బలంగా, మొనదేలుంటాయి.పందెం వేసే రోజున నక్షత్రాన్ని బట్టి ఏ పుంజుతో పందెం వేసే రోజున నక్షత్రాన్ని బట్టి తారాబలం చూసి, కోడి రంగు జాతిని ఎంపిక చేసి ఆ రోజున ఏ పుంజుతో పందెం వేయాలో ఆ రంగు ఉన్న కోడిపుంజుతోనే పందేలు వేస్తారు.

**ముఖ్యంగా సంక్రాంతి మూడు రోజులు...**13వ తేదీ భోగి సందర్భంగా గౌడ నెమలి, నెమలికి చెందిన పుంజులు గెలుపొందుతాయని,14వ తేదీ యాసర కాకి డేగలు, కాకి నెమళ్లు, పసిమగల్ల కాకులు, కాకి డేగలకు చెందిన పుంజులు గెలుపొందితే... 15వ తేదీన డేగలు, ఎర్రకాకి డేగలు గెలుస్తాయని పందేళ్లో ప్రావీణ్యం ఉన్న వారి నమ్మకం. కోడిపందేలు ప్రాచీన సంప్రదాయమనేందుకు గ్రంథాలు కూడా ఉన్నాయనేది సాక్ష్యమన్నది పందెం రాయిళ్ల మాట. కోడి పుంజులు, వాటి రకాలు, ఏ రకం పుంజు పోరాట లక్షణం ఏమిటి, ఏ రకం పుంజుపై ఏ రకాన్ని బరి లోదించితే విజయావకాశాలు ఉంటాయనే వివరాలు సైతం ప్రాచీన తాళ పత్ర గ్రంథాల్లో లభిస్తాయని చెబుతారు పందెం రాయుళ్లు .చనిపోయిన కోడి మాంసానికి విపరీతమైన గిరాకీ ఉంటుంది .దీని ని పరిభాషలో కొస అంటారు . గ్రామాల్లో పందెం కోళ్లను గుర్తించడం ఓ నైపుణ్యంగా భావిస్తారు. పందెం కోళ్లను గుర్తించడం, వాటిని పోటీలకు సిద్ధం చేయడమే వృత్తిగా జీవిస్తున్నవారు ఎందరో ఉన్నారు.బరిలోకి దించేటప్పుడు పాటించాల్సిన నియమాలు బరిలోకి దింపే ఈ పందెం కోళ్లలో కొన్ని నియమాలు తప్పనిసరి. రెండు కోళ్ల బరవు ఇంచుమించుగా సమతూకం ఉండాలి. ఉండాల్సిన బరువుకన్నా ఎక్కువ తక్కువలు ఉన్నా.. తేడాలొస్తాయి. పందెం పుంజు ఒంటి గట్టితనం అన్నిటికన్నా ముఖ్యం. అందుకే చల్లనీళ్లని నోటిలోకి తీసుకుని కోడిమీదకు ఊదుతారు. అలా చేస్తే దాని శరీరం గట్టిపడుతుందని ఓ నమ్మకం. కోడి గెలిస్తే ప్రపంచాన్ని జయించిన ఆనందం. ఓడిపోతే తట్టుకోలేని అవమానాలు. గెలిచినోడు లక్షలాది రూపాయలతో సంతోషంగా, ఓడినోడు ఏడుస్తూ ఉండడం చూస్తుంటాము. ఇక్కడ సర్వసాధారణం. మండలంలోని రావులపాలెం, దేవరపల్లి, పొడగట్లపల్లి, వెదిరేశ్వరం గ్రామాల్లో భారీగా, ఆత్రేయపురం మండలంలో ఐతే రాష్ట్రవ్యాప్తంగా చూపరులు వచ్చే ఏర్పాటులతో వేస్తారు. వీటికి పోలీస్ అధికారులు అనుమతులు ఇస్తారా అంటే ఇవ్వరు కానీ, అనధికారికంగా కావలసిన కాసులు తీసుకుని చూసి చూడనట్టు వదిలేయడం పరిపాటి. వేచి చూద్దాం ఏమి జరుగుతుందో అని ప్రజలు, పందెం రాయుళ్లు ఐతే ఈసారి గుమ్మనకుండా పందాలు జరుగుతాయి, ఇది మా బాబు ప్రభుత్వం, సంప్రదాయానికి పెద్ద పీట వేస్తారు సీఎం అంటూ నమ్మకంతో ముందుకు అడుగేస్తుండడం వారి విశ్వాసానికి ప్రతీక.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు తనిఖీ చేసిన ఎంపీడీవో



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమం మంగళవారం ఉదయం నుండే ప్రారంభించారు. జనవరి నెలకు చెందినపించన్లు డిసెంబర్ 31నే సచివాలయం ఉద్యోగులు లబ్ధిదార్లకు పంపిణీ చేయడం జరిగింది. మండలంలో 6320 మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మంజూరు కాగా మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు 55 25 మందికి పింఛన్ అందచేసినట్లు ఎంపీడీవో తెలిపారు. శరభవరం, కొండపల్లి, రాజవొమ్మంగి పించర్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

# పేద ప్రజల భద్రత కూటమి ప్రభుత్వ బాధ్యత

- ఉండ్రాజవరం మండలం పసలపూడిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్
- గడప గడపకు వెళ్లి సామాజిక భద్రతా పెన్షన్లు అందించి ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరించిన మంత్రి దుర్గేష్
- ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్న మంత్రి దుర్గేష్
- అన్నవరపాడు శ్రీ వెంకటేశ్వర స్వామి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి దుర్గేష్
- సకాలంలో పెన్షన్ పంపిణీ చేయడంతో సంతోషం వ్యక్తం చేసిన లబ్ధిదారులు.. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు
- నిడదవోలు నియోజకవర్గ ప్రజలు, కూటమి నేతలు, కార్యకర్తలకు ఆంగ్ల నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన...
- మంత్రి దుర్గేష్



**ఉండ్రాజవరం, మేజర్ న్యూస్ :** ఆర్థికపరమైన ఇబ్బందులు ఎన్ని ఉన్నా పేద ప్రజల సంతోషం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. మంగళవారం నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలంలోని పసలపూడి గ్రామంలో ఇంటింటికి, గడప గడపకు వెళ్లి మంత్రి కందుల దుర్గేష్ వృద్ధులు, దివ్యాంగులకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు స్వయంగా సామాజిక భద్రతా పెన్షన్లు అందించారు. అంతేగాక ఒక్కొక్కరినీ ఆత్మీయంగా పలకరించి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందన్న భరోసానిచ్చారు. సకాలంలో పెన్షన్ పంపిణీ చేయడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. తమకు అండగా ఉంటున్న కూటమి ప్రభుత్వానికి ఈ సందర్భంగా లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా అన్నవరపాడు శ్రీ వెంకటేశ్వర స్వామి నూతన సంవత్సర క్యాలెండర్ మంత్రి దుర్గేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిడదవోలు నియోజకవర్గ ప్రజలు, కూటమి నేతలు, కార్యకర్తలకు మంత్రి దుర్గేష్ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే సంవత్సరంలో అందరి జీవితాల్లో సంతోషం నిండాలని, సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితంలో కాంతి తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.లి

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజలకు ఇచ్చిన మాట కోసం ఆర్థికభారాన్ని సైతం లెక్కచేయకుండా వృద్ధులకు ఇచ్చే పెన్షన్ ను రూ.3,000 నుండి రూ.4,000కు, దివ్యాంగులకు ఇచ్చే పెన్షన్ ను రూ.3,000 నుండి రూ.6,000కు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.15,000 పెన్షన్ ఇస్తుందన్నారు. 1వ తేదీ ఆదివారం, సెలవు దినం అయితే అంతకు ముందు రోజే పెన్షన్ లు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాన్ని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. ప్రస్తుతం జనవరి 1వ తేదీన ఆంగ్ల నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ముందు రోజే పంపిణీ చేయాలని సీఎం సూచించిట్లు మంత్రి తెలిపారు. ప్రజల ఆలోచనలు తెలిసిన సీఎం చంద్రబాబు నాయుడు ప్రతీ విషయంలో ముందుచూపుతో వ్యవహరిస్తుండటం సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. తెల్లవారు ఝామునే తమకు పెన్షన్ అందించడం సంతోషంగా ఉందని లబ్ధిదారులు పలువురు తనతో అన్నారని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసి వెళ్లిందని మంత్రి దుర్గేష్ ఆరోపించారు. అయినప్పటికీ కూటమి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం విషయంలో వెనకడుగు వేయలేదని వివరించారు. ధాన్యం విషయంలో సైతం 24 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తున్నామన్నారు. మహిళలను సంతోషపరిచేలా దీపం-2 పథకం క్రింద ఏటా 3 సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఉగాది నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించనున్నారని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా తెలిపారు. అంతకుముందు పసలపూడి గ్రామానికి వెళ్తూ మార్గమధ్యంలో వేలివెన్ను గ్రామంలో మంత్రి కందుల దుర్గేష్ గ్రామ పెద్దలను కలిసి ఆత్మీయంగా పలకరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎం. సందీప్, ఇన్ చార్జ్ ఎమ్మార్వో ఎ. కనక దుర్గ, ఎంపీడీవో వి.వి రామారావు, కూటమి నేతలు బూరుగుపల్లి శ్రీనివాస రావు, బలుసు వెంకటరత్నం, సింహాద్రి రామకృష్ణ, కే. సోమేశ్వరరావు, గూన ధనరాజు, వీరమల్ల బాలాజీ, పెనుమత్స ప్రసాదరాజు తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఒత్తిడితో మధుమేహం



కాకినాడ, మేజర్ న్యూస్ : మారుతున్న ఆహారపు అలవాట్లు, అధిక ఒత్తిడి, జీవనశైలిలో మార్పులతో మధుమేహం వస్తుందని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. శరీరంలో ముఖ్యమైన అవయవం పాంక్రియాస్ అని, ఇది శరీరానికి సరిపడ ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయకపోవడం వలన మధుమేహం వస్తుందని అన్నారు. అధిక దాహం, ఆకలి అధికంగా ఉంటుందని, తరచూ మూత్ర విసర్జనకు వెళ్లడం, బరువు తగ్గడం, నీరసం, గాయాలు మానకపోవడం, కాళ్లు చేతుల్లో తిమ్మిర్లు వ్యాధి లక్షణాలని అన్నారు. దీనిని అశ్రద్ధ చేస్తే ఛాతి నొప్పి, గుండ పోటు, పక్షవాతం, కంటి సమస్యలు వేధించే అవకాశం ఉందన్నారు. వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, వైద్యుల సూచనల మేరకు మందులు వాడాలని, ఆహారాన్ని కొద్దికొద్దిగా ఎక్కువసార్లు తీసుకోవాలని డాక్టర్ అడ్డాల తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎం.మధుసూదన ప్రసాద్‌కి జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఎం.మధుసూదన ప్రసాద్ సిద్ధాంత వ్యాసం "ఎఫెక్ట్ ఆఫ్ కో-అడిషన్ ఆఫ్ ాఅ, ట్రేసెస్ ఆఫ్ +ం, జవ అండ్ ఝ ఆన్ ద మెకానికల్ అండ్ మైక్రో స్ట్రక్చరల్ ప్రాపర్టీస్ ఆఫ్ ్గా80 మెగ్నీసియం అలాయ్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో లభించినది. ఎం.మధుసూదన ప్రసాద్ తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డా.వి.రామచంద్రరాజు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

# పరిశ్రమలు, ఫ్యాక్టరీలలో 75 శాతం లోకల్ వాళ్లకే ఉద్యోగాలు కల్పించాలి

- ప్రజాసంఘాల ప్రతినిధులు డిమాండ్



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లాలో ఉన్న పరిశ్రమల్లో ఫ్యాక్టరీస్‌లో ఆంధ్రప్రదేశ్ ఎంప్లాయిమెంట్ ఆఫ్ లోకల్ కాండిడేట్స్ ఇన్ ది ఇండస్ట్రీస్/ ఫ్యాక్టరీస్ యాక్ట్, 2019 చట్టం ప్రకారం 75 శాతం లోకల్ వాళ్లకే ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి కు ప్రజా సంఘాల ప్రతినిధులు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా హసీన్ షరీఫ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బజ్జింగి సుధాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ఎంప్లాయిమెంట్ ఆఫ్ లోకల్ కాండిడేట్స్ ఇన్ ది ఇండస్ట్రీస్/ ఫ్యాక్టరీస్ యాక్ట్, 2019 చట్టం గత ప్రభుత్వం స్థానిక యువతి యువకులకు తమ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పరిశ్రమలు ఫ్యాక్టరీల్లో 75% లోకల్ వాళ్ళకి ఉద్యోగాలు కల్పించాలని ఒక చట్టాన్ని చేసింది అన్నారు. అయితే ప్రస్తుత ప్రస్తుత ప్రభుత్వం ఇటువంటి వాటిపై దృష్టి సారించడం లేదని ఆ చట్టాన్ని పక్కకు పెట్టిందని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వంమరియు కంపెనీ రెండు కలిసి లోకల్లో వచ్చిన మరికంపెనీలోఉద్యోగం అవకాశాలు కల్పించేలాగా చూడాలని తెలిపారు. ప్రతి త్రైమాసిక కాలపరిమితిలో కంపెనీకి సంబంధించిన జాబితాను తయారు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి అని ఒక నోడల్ ఏజెన్సీ సంస్థ ఈ పని చేయాలని చట్టం చెబుతుంది. దీన్ని పెడచెవిన పెట్టి కొన్ని ఫ్యాక్టరీస్ వారు ఇతర రాష్ట్రాల వారికి అవకాశం కల్పిస్తున్నారని అటువంటి వారిపై ప్రభుత్వం కూడా ఈ చట్ట ప్రకారం అనుసరించి కంపెనీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని ఖచ్చితంగా అమలు జరిపేలాగ దృష్టి సారించాలి అంతేకాక, అత్యధికంగా కాకినాడ జిల్లాలో ఉన్న కంపెనీలల్లో ఇతర రాష్ట్రల వారే ఉన్నారు అని, స్థానికులకు అవకాశం లేవని తెలుస్తుంది. ఇప్పటికే చాలామంది యువకులు అత్యధిక శాతం వలస వెళ్లిపోవడం లేదా ఉద్యోగాలు లేక మద్యం మత్తు పదార్థాలకు బానిసలుగా మారడం వంటి దుర్ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అందుకే ఈ చట్టం అమలు చేసి ఉపాధి అవకాశాలు మెరుగు పర్చాలని మేము ప్రభుత్వాన్ని మీడియా ద్వారా తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ అబ్దుల్ బషీరుద్దీన్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బజ్జింగి సుధాకర్, ఆశ్రయ వికలాంగుల సమైఖ్య అధ్యక్షులు సురేష్, సేవా భారతి సంస్థ చైర్మన్ సైఫుల్లా, కాకినాడ సేవా సమితి సభ్యులు చిన్ని, ప్రజాస్వామ్యవాదులు కరీముల్లా, లాల్ మొహమ్మద్, నరేష్, నరసింహమూర్తి, శ్యామ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




ఐ.వి.రోహిత్ గారు
అన్నవరం దేవస్థానం ఛైర్మన్
కార్యనిర్వహణాధికారి
రత్నగిరికి విచ్చేయు భక్తులకు
HAPPY 2025 NEW YEAR
సూర్య వార్షికోత్సవ
నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు
శ్రీ సత్యదేవా పండ్ల దుకాణం
వీర్ల సూరిబాబు
వీర్ల చక్రరావు
వీర్ల రాము


భక్తులందరికీ
నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు
రత్నగిరికి విచ్చేయు భక్తులకు శుభాకాంక్షలతో...
శ్రీ సత్యదేవ వివాహ గుమ్మాటాలు
రత్నగిరి కొండపైన, అన్నవరం
దారా వెంకటరమణ (వైస్.ఎం.పి.పి)
శంఖవరం, సెల్ : 98485 21650
కోమరగిరి వీరబాబు
9848138613
మిరపల అప్పన్న
99516 77373
వేదురుపాక సుబ్బారావు
98486 19413
శ్రీ కాపోశపు సత్యనారాయణ
99486 91701
పెండ్యాల వెంకటేష్
98662 94834
పిల్లి వరప్రసాద్
98482 39975
కొంతం కరుణ
9392666688
రంగన్నదొర
9246111244


సూర్య వార్షికోత్సవ,
నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు
మీ లక్ష్యం... మీ చిన్నారుల భవిత... అది మా బాధ్యత...
శ్రీ విజ్ఞాన్
ఇంగ్లీష్ మీడియం స్కూల్
SRI VIGNAN E.M. SCHOOL
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ)
IIT-JEE, FOUNDATION CENTER
MY SCHOOL
YOUR KEY TO SUCCESS
డో.నెం. 16-1-30, బలుసువారి వీధి, కొత్తూరు.
సామర్లకోట, సెల్: 9666378088, 9059941513.
సామర్లకోట
పట్టణంలో విద్యారంగంలో వినూత్న విధానాలకు నాంది పలుకుతూ
నవ్యత – నాణ్యత – ప్రావీణ్యతల మేళవింపు
విద్యారంగంలో 21 సంవత్సరాల విశిష్ట అనుభవం కలిగిన
మేనేజ్‌మెంట్ ఉపాధ్యాయులుగా నడపబడుతున్న ఏకైక విద్యాసంస్థ
మీ చిన్నారుల భవిష్యత్తుపై ఎన్నో
సందేహాలు...
అన్నిటికీ ఒకటే పరిష్కారం
శ్రీ విజ్ఞాన్


నూతన సంవత్సర
మరియు
సంక్రాంతి
శుభాకాంక్షలు


2023 AP SI ఫలితాలలో 411 పోస్టులకు గానూ 343 మంది ఎంపిక
2023 AP సబ్-ఇన్‌స్పెక్టర్ ఫలితాలలో
"శ్యామ్" ప్రభంజనం
A.RAMACHANDRA REDDY
REG: 5053819
DIST: PRAKASAM
MARKS 288/400
1st STATE
L.KRISHNA VENI
REG: 5052468
DIST: VIZIANAGARAM
MARKS 273/400
2023 AP సబ్-ఇన్‌స్పెక్టర్ ఫలితాలలోను
"శ్యామ్ ఇనిస్టిట్యూట్" విజయభేరి
ZONE TOPPERS
ZONE-I TOPPERS
MEN TOPPER
R.VAMSI KRISHNA
REG:5015627
DIST: VIZIANAGARAM
MARKS: 279/400
WOMEN TOPPER
L.KRISHNA VENI
REG:5052468
DIST:VIZIANAGARAM
MARKS: 273/400
ZONE-II TOPPERS
MEN TOPPER
G.VIJAY BHASKAR
REG:5033539
DIST:WEST GODAVARI
MARKS: 284/400
WOMEN TOPPER
V.CHANDANA
REG:5008299
DIST:EAST GODAVARI
MARKS: 239/400
ZONE-III TOPPERS
MEN TOPPER
A.RAMA CHANDRA REDDY
REG:5053819
DIST: PRAKASAM
MARKS: 288/400
WOMEN TOPPER
SK.NAJEEMA
REG:5078642
DIST:GUNTUR
MARKS: 246/400
ZONE-IV TOPPERS
MEN TOPPER
R.SIVA NAGI REDDY
REG:5092916
DIST:KURNOOL
MARKS: 277/400
WOMEN TOPPER
P.SRAVANI REDDY
REG:5014766
DIST:ANANTHAPUR
MARKS: 248/400
పరీక్ష ఏదైనా అత్యుత్తమ ఫలితాలు ఒక్క శ్యామ్ ఇనిస్టిట్యూట్ కే సాధ్యం


TIMES HEALTH EXCELLENCE ANDHRA PRADESH 2024
Congratulations
Icon In
Critical Care and Intensive Care Services In Andhra Pradesh
Surya Global Hospitals
Congratulations
Icon in
Surgical Oncology
Dr. Bh.p.s.VEERRAJU
Surya Global Hospitals


సూర్య వార్షికోత్సవ, నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
PRATIBHA
VIDYANIKETAN
IIT Concept School
LKG to X (E.M.)
Recognised by Govt. of A.P.
Pratibha
Challa Vari Street, PEDDAPURAM,
Cell: 7013056956
Kothuru Street, Nimmathota, SAMALKOT,
Cell: 8500 005 027
pratibhavidyaniketan1@gmail.com
www.pratibhavidyaniketan.com


భారతీయ జనతా పార్టీ
నాయకులకు,
కార్యకర్తలకు,
అభిమానులకు,
క్రిస్మస్ మరియు
నూతన సంవత్సర
సంక్రాంతి
శుభాకాంక్షలు
ఉమ్మిడి వెంకట్రావు
కాకినాడ జిల్లా భారతీయజనతా పార్టీ
వైస్ ప్రెసిడెంట్
భారతీయ జనతా పార్టీ
ప్రత్తిపాడు నియోజక వర్గం - కాకినాడ జిల్లా


సూర్య వార్షికోత్సవం
నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు
Happy New Year
2025
వై.సత్తిబాబు APM


సూర్య వార్షికోత్సవం
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలతో...
శ్రీ నీలిమా
లంచ్ హోమ్
బ్రహ్మణ మీల్స్ - జ్యూస్
ప్రొ॥ అమలకంటి శ్రీనివాసరావు
స్టేషన్ సెంటర్, సామర్లకోట.


సూర్య వార్షికోత్సవం మరియు సంక్రాంతి
శుభాకాంక్షలతో...
SIRI INSTITUTE FOR MENTALLY
HANDICAPED SCHOOL
Opp.Badalamma Cheruvu, SAMALKOT,
Kakinada District.
Phone: 0884-2328103
D. Gopi Devi B.A; D.M.R
Founder & Director


సూర్య పాఠకులకు, ప్రజా ప్రతినిధులకు,
మా శ్రేయోభిలాషులకు, మిత్రులకు, ప్రజలందరికీ...
HAPPY 2025 NEW YEAR
నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు
కుండ అన్నపూర్ణ ఎంపీపీ
ఎంపీడీవో ఆఫీస్
బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్
ఎంపీడీవో ఆత్రేయపురం సిబ్బంది


స్వయంభూ క్షేత్రం
ఐదు బుధవారములు ఐదు ప్రదక్షిణలు చేసినచో కోరిన కోర్కెలు నెరవేరును అని ప్రతీతి
పురుష రూపం
స్త్రీ రూపం
శ్రీ జగన్మోహిని కేశవ & గోపాల స్వామి వారి దేవస్థానం
ర్యాలి గ్రామం, ఆత్రేయపురం మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఫోన్ నెం: 08855-250447
ఆలయ విశిష్టతలు
1. గర్భాలయ ప్రవేశము ఉన్న ఏకైక దేవాలయము.
2. అరుదైన సాలగ్రామ ఏకశిల.
3. శ్రీ స్వామి వారి ముందువైపు పురుషరూపములోను, వెనుక స్త్రీ రూపములో వెలసియున్నారు.
4. శ్రీ స్వామి వారి పాదపద్మముల నుండి నిరంతరము "గంగ" స్రవించును.
శ్రీ స్వామి వారి సేవలో
అర్చక స్వాములు
మరియు సిబ్బంది


శ్రీ బండారు సత్యానందరావు గారికి
ఎమ్మెల్యే, కొత్తపేట నియోజకవర్గం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు
2025 NEW YEAR
ముదునూరి వెంకటరాజు గబ్బర్ సింగ్ మండల టిడిపి అధ్యక్షులు
కరటూరి నరసింహారావు గోపాలపురం డిస్ట్రిబ్యూటర్ కమిటీ ఛైర్మన్ జిల్లా ప్రాజెక్ట్ కమిటీ వైస్ ఛైర్మన్, వాడపల్లి దేవస్థానం మాజీ ఛైర్మన్
ముళ్ళపూడి భాస్కరరావు రాష్ట్ర టి ఎన్ టి యు సి కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ సర్పంచ్
తోటకూర సుబ్బరాజు వాడపల్లి దేవస్థానం మాజీ ఛైర్మన్
జబ్బవరపు శ్యామల శ్రీహరి సర్పంచ్ వద్దిపర్రు నీటి సంఘం అధ్యక్షులు
మెర్ల శ్రీరామచంద్రమూర్తి సర్పంచ్ మెర్లపాలెం
గెడ్డం సుధ రాజు సర్పంచ్ ఆత్రేయపురం
ముత్యాబత్తుల రాజు సర్పంచ్ అంకంపాలెం
నరాలశెట్టి సుబ్బలక్ష్మి వెంకన్న సర్పంచ్ రాజవరం
జానమంగాయమ్మ ఆంజనేయులు సర్పంచ్ బొబ్బర్లంక
తోట రజిని మండల తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షులు
కనుమూరి వెంకట తిరుపతి రాజు సీనియర్ తెలుగుదేశం నాయకులు పులిదిండి
దండు సీతారామరాజు రాంబాబు మాజీ ఎంపిటిసి వసంతవాడ

# పింఛనోత్సవాలతో సందడిగా గిరిజన గ్రామాలు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలోని మారేడుమిల్లి మండలంలోని గిరిజన గ్రామాలు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమాలతో సందడిగా మారాయి. మారేడుమిల్లి మండలంలో ఉన్న పన్నెండు పంచాయతీలలో ప్రభుత్వం ఇచ్చిన పింఛన్ నగదు అందుకున్న గిరిజన లబ్ధిదారులు వేడుకలు జరుపుకుంటూ సంతోషాన్ని వ్యక్తం చేసారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలుతో ఒకరోజు ముందే డిసెంబర్ 31న పింఛన్ అందుకోవడంతో వారి ఆనందానికి అవదులు లేవు. సంవత్సరంలో ఆఖరి రోజు కావడంతో 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ ఇలా పింఛన్ ద్వారా అందుకున్న డబ్బును చూపిస్తూ 2025 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఫొటోకు పోజు ఇచ్చారు. పింఛన్ పంపిణి కార్యక్రమం తనిఖీ నిమిత్తం మారేడుమిల్లి మండలం పుల్లంగి పంచాయతీ కూసివాడ గ్రామానికి వెళ్లిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ వారి సిబ్బందితో పింఛన్ లబ్ధిదారులు ఇలా సంతోషాన్ని పంచుకున్నారు. అనంతరం ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

మొదటి స్థానంలో 'మారేడుమిల్లి'

ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణిలో మారేడుమిల్లి మండలం జిల్లాలో 96.98శాతం పంపిణి చేసి ఏఎస్ఆర్ జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. గడిచిన మూడు నెలల నుంచి మారేడుమిల్లి మండలం పింఛన్ పంపిణిలో ఏ.ఎస్.ఆర్ జిల్లాలో ఫస్ట్ నిలవడంతో ఎంపీడీఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాధ్, గ్రామ సచివాలయం సిబ్బంది అందరు ప్రశంసలు అందుకుంటున్నారు.

# పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం

**– తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం నిర్విరామంగా జగ్గంపేట సెంటర్లో నిర్వహణ**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్మరియు తుమ్మల పల్లి సత్య నారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు .ఈరోజు కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ గారు హాజరై స్వయంగా భోజనాలు వడ్డించడం జరిగింది.ఈరోజు ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 500 మంది భోజనాలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆకలి అని అడిగిన వాళ్లకు లేదు అనకుండా డొక్క సీతమ్మ గారు అన్నం పెట్టారు అని, డొక్కా సీతమ్మ గారిని మా నాయకులు పవన్ కళ్యాణ్ గారు ఆదర్శం గా తీసుకుని ఆకలి అన్నవారికీ అన్నం పెడుతున్నారని, అలాంటి ఆదర్శ నాయకుడిని మేము కూడా ఆదర్శంగాతీసుకునిఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మరిసే రామకృష్ణ, రాజనాల శ్రీను,సూరపురెడ్డి నరేష్,మాదారపు వీరబాబు, సత్తి సోమరాజు,మిరియాల గాంధీ,అరినే రాజేష్,కాకిలేటి బాబ్జి,కాయల మణికంఠ,గంధం శ్రీనివాస్,కనకరాజు, రేవూరి శ్రీను, మణివీర,ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ముందుంటుంది

**– మంత్రి కందుల దుర్గేష్**



**పెరవలి,మేజర్న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ముందుంటుందని రాష్ట్ర సినిమాటోగ్రఫీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు డిసెంబర్ 31వ తేదీ మంగళవారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం పెరవలిలో ఆయన విలేకరులతో మాట్లాడారు మార్టేరు ప్రక్కిలంక ఆర్ అండ్ బి రహదారి మరమ్మతులు నిమిత్తం ప్రభుత్వం నుంచి 1కోటి 17 లక్షలు మంజూరు చేశామని దీనితో ఈ పనులుకు పెరవలి లో ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు మరియు ఉసులుమర్రు కానూరు మధ్య 1700 మీటర్ల పొడవునా మూడు చోట్లకు 3కోట్ల 80 లక్షలు సిమెంట్ రోడ్డు వేయడానికి అంచనాలు తయారు చేశారని దీనిని మంత్రివర్గ సమావేశంలో మంజూరు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్టు ఆయన వెల్లడించారు కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు అతికాల వెంకట రామకృష్ణమ్మ జనసేన మండల అధ్యక్షులు పిప్పర రవి రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రూప్ కుమార్ డిఈ వెంకటరమణ ఏఈ శ్రీనివాస్ విజయ్ తెదేపా నాయకులు బొడ్డు రామాంజనేయులు సలాది కృష్ణమూర్తి సలాది శ్రీహరి జనసేన నాయకులు నాగిరెడ్డి నాగేశ్వరావు నందిప శ్రీనివాస చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లా వారి సేవలు అభినందనీయం



**రామచంద్రపురం,మేజర్న్యూస్ :** రిటైర్డ్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దిగవంత పిల్లా సత్యనారాయణ మరియ ప్రముఖ క్రిమినల్ అడ్వకేట్, రాజకీయ నాయకుడు, క్రీడాకారుడు దిగవంత పిల్లా జానకిరామయ్య సేవలు చిరస్మరణీయమని రామచంద్రాపురం జనసేన పార్టీ ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం సాయంత్రం డా. చెలికాని రామారావు స్మారక భవనంలో పిల్లా వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన నూతన కోర్టు క్యాలండర్ ఆవిష్కరన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రామచంద్రాపురం జనసేన పార్టీ ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో అతిథులుగా విచ్చేసిన రామచంద్రాపురం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పిల్లి మురళి, సీనియర్ న్యాయవాదులు మల్లిడి హరినాధరెడ్డి, డి.పి.శాస్త్రి, ఉండవల్లి గోపాలరావు మాట్లాడుతూ ఈ ఇద్దరు అన్నదమ్ములు రామచంద్రాపురం మండలంలో ఎన్నో సేవలు అందించారని మరియు క్రీడా, న్యాయ, రాజకీయ రంగాల్లో తమదైన ముద్ర వేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఎం.సర్వారాయుడు, మేక అప్పన చౌదరి, కముజు సూర్యనారాయణ, కోట కృష్ణ, గాలింకి చిట్టిబాబు,పలివెల సత్యనారాయణ,ఇతర సీనియర్, జూనియర్ న్యాయవాదులు మరియు గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలకు ముస్తాబైన కోనసీమ తిరుమల



**ఆత్రేయపురం,మేజర్న్యూస్:** తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయం నూతన సంవత్సర వేడుకలకు సర్వాంగ సుందరంగా అలంకరించారు. రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయానికి నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండడంతో అందుకు తగినట్లుగా ఏర్పాటు చేశారు. ఆలయ ఈవో నల్లం సూర్యచంద్రరావు, టిడిపి నాయకులు ముదునూరి వెంకటరాజు తదితరులు ఆలయం ముస్తాబు ఏర్పలను పరివేక్షించారు.

# పింఛన్లు పంపిణీ



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని బొబ్బర్లంకలో ఎన్.టి.ఆర్.భరోసా పింఛను పంపిణీలో భాగంగా ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్ లబ్దిదారుని ఇంటి వెళ్ళి గ్రామ ప్రజాప్రతినిధుల సమక్ష్యములో, వారికి పించన్లు పంపిణీ చేసారు. అదే విధంగా జనవరి–2025 నెలకు సంబందించి మండలమునకు 9584 పించనుదారులకు రూ.3 కోట్ల 72 లక్షల పెన్షన్ నగదు పంపిణీ జరిగినదని తెలిపారు. గత నెలలో భర్త మరణించిన వెంటనే స్పౌజ్ పించను అర్హత ఉన్న 18 మందికి ప్రభుత్వం నుండి పెన్షన్ మంజూరు కాబడినదని తెలియజేసారు. వారందరికి పించను పంపిణీ అందించుట జరిగినది అని ఎంపిడిఓ తెలిపారు.

## తల్లీ బిడ్డా మరణంపై విచారణాధికారిణిగా సబ్ కలెక్టర్




**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గిరిజన గర్భిణీ మహిళ తెల్లం లక్ష్మి, బిడ్డ మృతిపై విచారణ అధికారిణిగా రంపచోడవరం సబ్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీని నియమించడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ కలిసి మృతి చెందిన తెల్లం లక్ష్మి భర్త వెంకన్న దొరతో మాట్లాడారు. తెల్లం లక్ష్మి ఏ విధంగా మృతి చెందిందీ వైద్యాధికారులతో, కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి గర్భిణీ గా వచ్చిన తెల్లం లక్ష్మి మరణంపై విచారం వ్యక్తం చేశారు. రంపచోడవరం మండలం కొయ్యలగూడెం గ్రామానికి చెందిన లక్ష్మిని డెలివరీ కోసం ఏరియా ఆసుపత్రికి తీసుకురావడం జరిగిందని, అయితే ఈలోపే పరిస్థితి విషమించి తల్లి బిడ్డ మృతి చెందడం విచారకరమన్నారు. ఈ మృతిపై పూర్తిస్థాయిలో విచారణ అధికారిగా రంపచోడవరం సబ్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ ని నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ఆస్పత్రిలో గైనకాలజిస్ట్, పిడియాలిస్ట్ పోస్టులు కొరత ఉందని, డాక్టర్లను ఈ ఆస్పత్రిలో నియమించాలని ఫ్యామిలీ హెల్త్ కమిషనర్తో మాట్లాడడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా గైనకాలజిస్ట్, ఇతర వైద్యులు అందుబాటులో ఉండే విధంగా విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

దేవదాయ ధర్మదాయశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.

# శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం

వాడపల్లి, ఆత్రేయపురం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ☎ +918855 271888 ✆ +91 94910 00085



" ఏడు వారముల వాడపల్లి వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం "

## కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్నను దర్శించండి

## శుభ ఫలితాలు పొందండి.

వాడపల్లి, శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం Online టిక్కెట్లు కొరకు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ, దేవదాయ శాఖ అధికారిక
Website : aptemples.ap.gov.in
ద్వారా అష్టోత్తరం టిక్కెట్లు, విశిష్ట దర్శనం టిక్కెట్లు
Online ద్వారా పొందవలెను.

మరిన్ని వివరములకు WhatsApp : +91 9491000085కు మెసేజ్ మాత్రమే పంపవలసినదిగా మనవి.

సదా శ్రీ స్వామివారి సేవలో... నల్లం సూర్య చక్రధరరావు, డిప్యూటి కమీషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి.

www.vsvstemple.com aptemples.ap.gov.in eovdpl@gmail.com Konaseema Tirumala Vadapalli



సూర్య పాఠకులకు, ప్రజా ప్రతినిధులకు,
మా శ్రేయోభిలాషులకు, మిత్రులకు, ప్రజలందరికీ...



శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం,
పెద్దాపురం
చైర్మన్ చింతపల్లి బ్రహ్మాజీ
అసిస్టెంట్ కమీషనర్ మరియు కార్యనిర్వాహణాధికారిణి
కె.విజయలక్ష్మి మరియు సిబ్బంది

HAPPY 2025 NEW YEAR

## నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు





శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామివారి
దేవస్థానం, తొలి తిరుపతి,
పెద్దాపురం మండలం
కార్యనిర్వాహణాధికారి : వడ్డి శ్రీనివాసరావు
మరియు సిబ్బంది

**అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి**
ఎ.వి.సూరిబాబు మరియు హెచ్‌డబ్ల్యూఓలు,
కార్యాలయ సిబ్బంది సతీష్ కుమార్
పెద్దాపురం, పెద్దాపురం మండలం

**గోరింట గ్రామ పంచాయతీ**
సర్పంచ్ : పచ్చిపాల నేరీ కుమారి
ఎంపిటిసి : పచ్చిపాల సతీష్
సెక్రటరీ : ఈశ్వరరావు
వార్డు సభ్యులు, గోరింట, పెద్దాపురం మండలం

**గోపు వల్లయ్య**
జనసేన నాయకులు
తాటిపర్తి, పెద్దాపురం మండలం

**మున్సిపల్ జనన, మరణ నమోదు శాఖ**
పెద్దాపురం పురపాలక సంఘం పెద్దాపురం

**ఎక్సైజ్ శాఖ**
ఎక్సైజ్ సిఐ మరియు ఎస్సైలు, సిబ్బంది
పెద్దాపురం, పెద్దాపురం మండలం

**వెలుగు ప్రాజెక్ట్**
ఎపిఎం, సిసిలు, సిబ్బంది
పెద్దాపురం, పెద్దాపురం మండలం

**నల్లల గోవిందు (వైసిపి నాయకులు)**
నల్లల సూర్యకుమారి దంపతులు
ఎంపిటిసి సభ్యురాలు, కట్టమూరు
పెద్దాపురం మండలం.

**స్టార్ డాక్టర్స్**
స్టార్ డాక్టర్స్ ఫార్మసీ,
స్టార్ డాక్టర్స్ డయాగ్నోస్టిక్స్ ల్యాబ్,
ఎం.డి.సల్మాబేగం, మహ్మద్ అరిఫ్ అలీ
నాగేశ్వరరావు వీధి, పెద్దాపురం.

**పశువైద్య శాఖ**
ఎడి మరియు పశు వైద్యులు
పెద్దాపురం, పెద్దాపురం మండలం

**గృహ నిర్మాణ శాఖ**
ఇఇ, డిఇలు, ఏఇలు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు
మరియు కార్యాలయ సిబ్బంది
పెద్దాపురం, పెద్దాపురం మండలం

**వైజ్-సిబిఓ సంస్థ**
పిడి మరియు ట్రెజరర్ : ఆర్.జయ
ప్రెసిడెంట్ : బి.మల్లేశ్వరి, సిబ్బంది : జార్జ్ ముల్లర్
పెద్దాపురం.